## ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నాం

### నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :వేసవిలో తాగు నీటి ఇబ్బందులు ఏర్పడ కుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తేవాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ సూచించారు. గురువారం కమిషనర్ పలు డివిజన్ లలో పర్యటించారు. 53వ డివిజన్ పరిధిలోని హష్మీ కాలనీ, శాంతినగర్, పీలా స్కూల్ తదితర ప్రాంతాలను కాలినడకన సందర్శిస్తూ క్షేత్రస్థాయిలో నెలకొని ఉన్న సమస్యలను పరిశీలించారు. ప్రధానంగా శానిటేషన్ నిర్వహణ, తాగునీటి సరఫరా గురించి స్థానికులను ఆరా తీశారు. అవసరమైన చోట సీ.సీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అక్కడక్కడా రోడ్లపై పేరుకుని ఉన్న చెత్త కుప్పలను గమనించి, వెంటనే తొలగింపజేయాలని ఆదేశించారు. నీటి సరఫరా తీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ 9వ డివిజన్‌లోని ఆయా ప్రాంతాలను సందర్శించారు. కమిషనర్ వెంట సంబంధిత డివిజన్ల కార్పొరేటర్లు, డిప్యూటీ కమిషనర్ రవి బాబు, అధికారులు ఇనాయత్, సాజిద్ తదితరులు ఉన్నారు.


## ఏసిబికి చిక్కిన బిల్ కలెక్టర్



సంగారెడ్డి, బతుకమ్మ :ఆస్తిపన్నును తగ్గించడానికి లంచం తీసుకుంటు మున్సిపాల్టీ బిల్ కలెక్టర్ ఏసిబికి చిక్కారు. ఈ సంఘటన గురువారం సంగారెడ్డి జిల్లా సదాశివ పేటలో జరిగింది. సదాశివ పేట మున్సిపాల్టీలో బిల్ కలెక్టర్ గా పనిచేస్తున్న మంతూర్ నిఖిల్ రెడ్డి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖాధికారులు రెడ్ హ్యాండేడ్ గా పట్టుకున్నారు. నిఖిల్ రెడ్డి ఔట్ సోర్సింగ్ ప్రాతిపాధికన బిల్ కలెక్టర్ గా పనిచేస్తున్నారు. మున్సిపాల్టీ పరిధిలోని ఓ వ్యక్తికి రూ.1,04,480 ఆస్తి పన్ను రాగా దానిని రూ.49,892 కు తగ్గించేందుకు రూ.35 వేల లంచం డిమాండ్ చేశాడు. ఇది వరకు 20 వేలు లంచం తీసుకున్న పని చేయకుండా వేదించడంతో బాదితుడు ఏసిబిని అశ్రయించాడు. మున్సిపాల్టీలోనే నిఖిల్ రెడ్డి రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకుని అతడిని అరెస్టు చేసి హైదరబాద్ లోని ఏసిబి కోర్టులో హాజరు పరిచారు ఏసిబి అధికారులు.

## పరీక్ష కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నీట్ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అర్సపల్లి పరిధిలో మే 2న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మోడల్ సైన్స్ నీట్ పీజీ ఎగ్జామినేషన్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు సీపీ తెలిపారు. పరీక్ష రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి) అమలులో ఉంటుందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేధమన్నారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు శనివారం అన్ని పరీక్ష కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ సీపీ విద్యార్థులకు “ ఆల్ ది బెస్ట్ ” తెలిపారు.

## ఉపాధి హామీ ద్వారా విభిన్న పనులను చేపట్టాలి

### ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్




భీమ్ గల్, బతుకమ్మ :మండలంలో అన్ని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనుల కింద విభిన్న పనులను చేపట్టాలని ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న పొలాలకు మట్టి సరఫరా పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్నందున ఉదయం తొందరగా వచ్చి కొలతల ప్రకారం పని ముగించుకుని వెళ్లాలని తెలిపినారు. ఉపాధి హామీ పనుల పట్ల కూలీలకు అవగాహన కల్పించిచారు.


ఒకే రకమైన పనులు కాకుండా పశువుల షెడ్ల నిర్మాణము. కూరగాయల పందిళ్ళ నిర్మాణము. పంట కాలువ పనులు. భూమి అభివృద్ధి పనులు. నీటి నిలువ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపినారు.

కూలీల యొక్క వేతనం ఏప్రిల్ 15 వరకు వచ్చినాయి. కావున ఎక్కువ మంది కూలీలు పనికి హాజరు కావాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో జీ నర్సయ్య గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు

## అదుపు తప్పి కారు బోల్తా....




రుద్రూర్, బతుకమ్మ : ఓ కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన బుధవారం రాత్రి రుద్రూర్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిపూర్ నుండి మోస్రా వైపు వెళ్తున్న టీఎస్ 21 ఎల్ 9222 బ్రిజా కారు రుద్రూర్- కోటగిరి గ్రామానికి వెళ్లే రహదారిలో బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న పందిని ఢీ కొట్టడంతో బోల్తా పడింది. కారులో ఉన్న విట్టం పేట్ గ్రామానికి చెందిన డ్రైవర్ కారంగుల మహర్షి (30), ఏరాజ్ పల్లి గ్రామానికి చెందిన పోతురాజు చిన్న హన్మాండ్లు (38) లకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే 108 అంబులెన్సులో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై సాయన్న సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని కలిసిన ఏసీపీ శ్రీశైలం

### ఏసీపీ గా పదోన్నతి పొందటం పట్ల హర్షం




నిజామాబాద్ రూరల్, బతుకమ్మ :స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పుప్పాల శ్రీ శైలం ఇటీవల ఏసీపీగా పదోన్నతి పొందిన నేపథ్యంలో బుధవారం సాయంత్రం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డిని కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఏసీపీగా పదోన్నతి పొందిన సదరు అధికారిని ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హన్మంతరావు ప్రభుత్వసలహాదారు పదవి. . .

### బీసీ సంక్షేమ శాఖసలహాదారుగా నియామకం



హైదరాబాద్, బతుకమ్మ: కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. హన్మంత్ రావు ప్రభుత్వసలహాదారు గా నియామకం అయ్యారు. బీసీ సంక్షేమ శాఖ సలహాదారు గా వి. హన్మంత రావునునియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఈ నెల29న ఉత్తర్వులు జారీ అయ్యాయి. కేబినెట్ ర్యాంక్ హోదాతో ఈ మేరకు నియామక ప్రక్రియజరుగుతుంది, సంబంధిత నియామకాలు, ఇతర విధులు బీసీ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో పని చేయాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఇటివల కాలంలో కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్పదవుల భర్తీ చేపట్టిన విషయం తెలిసిందే. సీనియర్ లకు గౌరవం ఇస్తు పదవుల భర్తీరేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టింది.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Advisor – Appointment of Sri V.Hanumantha Rao as Advisor to Government, BC Welfare & Development – Orders - Issued.

GENERAL ADMINISTRATION (SPL.A) DEPARTMENT

G.O.Rt.No.560 Dated :29-04-2026

ORDER:

Government hereby appoint Sri V.Hanumantha Rao as Advisor to Government, BC Welfare & Development in the rank and status of Minister of State in the State.

2. He will rank at Article 18 of the Warrant of Precedence, as a measure personal to the dignitary for the duration of the term of the office, without formal amendment to the State Table of Warrant of Precedence.

3. The terms and conditions of his appointment are as mentioned below:

| Sl.No | Description of Allowances and Facilities | | Amount | Action to be taken by |
|---|---|---|---|---|
| 1 | Salary | | Lump-sum Amount of Rs.1,00,000/- | |
| 2 | Special Allowances | | | |
| 3 | Sumptuary Allowances | | | |
| 4 | Rent free accommodation, if Govt. Quarter is allotted 'OR' House Rent Allowance on uniform basis in lieu of rented or own house. | | Rs. 50,000/- | BC Welfare Dept. |
| 5 | i. Conveyance Allowance (if using own car) ii. Fuel Charges | | Rs. 30,000/- Rs. 15,000/- | |
| 6 | Medical reimbursement | | On par with AIS Officers/ Ministers | GA(Poll.C) Dept. as per G.O.Rt. No.1494, GA(SC-A) Dept., dt. 1.7.2016 |
| | Staffing Pattern | | | |
| 7 | Private Secretary | 01 | -- | BC Welfare Dept. |
| 8 | D.E.O. | 01 | -- | |
| 9 | Office Subordinates | 02 | -- | |
| 10 | Driver (with vehicle) | 01 | -- | |
| 11 | (i) Phone at Residence (ii) Mobile Phone | 01 01 | -- | BC Welfare Dept. |

4. The expenditure on the above shall be met from regular budget of the B.C.Welfare Department.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

K.RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

To
Sri V.Hanumantha Rao
The Prl. Secretary to Government, BC Welfare Dept.
The Pay & Accounts Officer, Telangana, Hyderabad.

p.t.o.

## నీట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలక్టర్ త్రిపాఠి



డిచ్ పల్లి, బతుకమ్మ :తెలంగాణ యూనివర్సిటీ లో మే 3న జరగనున్న నీట్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కళాశాల పరీక్ష కేంద్రాన్ని కలియ తిరిగి కళాశాల అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని, పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సాఫీగా జరిగే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.సి. హెచ్.లక్ష్మణ చక్రవర్తి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దత్తత, పోస్టర్ కేర్ పై అవగాహన కార్యక్రమం




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సి లో గురువారం పిల్లల దత్తత కొరకు దరఖాస్తు చేసుకున్న తల్లి దండ్రులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా సంక్షేమ అదికారి పద్మ హాజరై దత్తత తీసుకోబోయే తల్లి దండ్రులతో దత్తత నియమ నిబందనల గురించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పోస్టర్ కేర్ గురించి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల పైన పిల్లలు దత్తత వెళ్లలేని పరిస్థితిలో ఉంటే పోస్టర్ కేర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు కుటుంబంలో పెరగాలని, దీనివల్ల సంస్కృతి సంప్రదాయాలు నేర్చుకుంటారని, మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పోస్టర్ కేర్ తీసుకోవడానికి కుటుంబాలు ముందుకు రావాలని కోరారు. పిల్లలను ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం దత్తత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిశు గృహం మేనేజర్ అనిత, సోషల్ వర్కర్ అనిల్, డిసిపియు చైల్డ్ లైన్ సిబ్బంది, దత్తత కు దరఖాస్తు చేసిన దంపతులు పాల్గొన్నారు.

## న్యాక్ సెంటర్ను సందర్శించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ:నిజామాబాద్నగరంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ( న్యాక్ )ను టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్కుమార్ గౌడ్ సందర్శించారు. గురువారంన్యాక్ సెంటర్ లో అకాడమీ కార్యకలాపాలు పరిశీలించి శిక్షణా కార్యక్రమం పై అధికారులతో సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్మాట్లాడుతూ....నిర్మాణ రంగంలో నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలుపెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. న్యాక్ లో శిక్షణ పొందితేపాలిటెక్నిక్ డిప్లొమా సమానం అన్నారు. భవిష్యత్తు అంతా ఎఐ తో ముడిపడి ఉండటంతోఅత్యంత ఆధునిక టెక్నాలజీతో జరిగే శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కోరుతానని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలోడిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగేష్ రెడ్డి, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, రాంభూపాల్, గడిల రాములుపాల్గొన్నారు.